W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

1-3-2026

వరంగల్





## బాల వికాస త్రాగునీటి శుద్ధి కరణ కమిటీల మహా సభ

హనుమకొండ నగరం ఫాతిమా నగర్ లోని బాలవికాస పి.డి.టి.సి కేంద్రంలో నిర్వహించిన బాల వికాస త్రాగునీటి శుద్ధికరణ పథక కమిటీల మహాసభకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన త్రాగునీటి అందుబాటును పెంచడమే ఈ పథక ప్రధాన లక్ష్యమని తెలిపారు

06



# రాకెట్.. రయ్.. రయ్

## ఓరుగల్లు గడ్డ పై నుండి రుద్రమ విజయం

భద్రకాళి బండ్ వద్దనుండి మోడల్ రాకెట్ ప్రయోగం విజయవంతం

వీక్షించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

08

### విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిన రాకెట్ ప్రయోగం

ఓరుగల్లు గడ్డపై నుండి తొలిసారిగా మోడల్ రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఏటిడిఆర్ఎల్, కుడా, వరంగల్ ఎన్ఐటి సమన్వయంతో చేపట్టిన ఈ ప్రయోగం భద్రకాళి బండ్ వేదికగా నిలిచింది. శనివారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో రుద్రమ గా నామకరణం చేసి రాకెట్‌ను రూపొందించిన శశాంక్ భూపతి, ఏటిడిఆర్ఎల్ బృందం సభ్యులు భద్రకాళి బండ్ వద్ద నుండి ఈ మోడల్ రాకెట్‌ను ప్రయోగించారు. మోడల్ రాకెట్ రుద్రమ వేగంగా ఆకాశం వైపు దూసుకెళ్లింది.



- హనుమకొండ మహా

# పెద్ద విమానాలకు నైనై

## వరంగల్ ఎయిర్ పోర్టు రన్ 'వే' కుదింపు పై నిరాశ

- ఇక పెద్ద విమానాలిక్కడ దిగలేవా?
- వరంగల్ ఎయిర్‌పోర్టు రన్‌వే 2.5 కి.మీ..
- బేగంపేట ఎయిర్‌పోర్టు రన్‌వే 3.2 కి.మీ..
- శంషాబాద్ ఎయిర్‌పోర్టు రన్‌వే 4.2 కి.మీ..
- విజయవాడ ఎయిర్‌పోర్టు రన్‌వే 3.36 కి.మీ..



07



వరంగల్ జిల్లాలోని మామునూరు లో అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మిస్తున్నామని భారీస్థాయిలో ప్రచారం చేసుకున్న రాష్ట్ర కాంగ్రెస్, కేంద్ర బీజేపీ ప్రభుత్వాలు చివరికి రన్ వే పొడవును కేవలం 2.5 కిలోమీటర్లకు కుదించి వరంగల్ ప్రజలను తీవ్ర నిరుత్సాహానికి గురిచేశారు. కనీసం 2.9 కిలోమీటర్ల రన్‌వే ఉంటే కానీ పెద్ద విమానాలు, అంతర్జాతీయ విమానాలు (వైడ్ బాడీ) దిగడానికి వీలు కాదని అలాంటప్పుడు కేవలం 2.5 కిలోమీటర్ల పొడవైన రన్‌వేతో వరంగల్ విమానాశయం కట్టాలని నిర్ణయిం చడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

మహా వరంగల్ బ్యూరో



02

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సస్పెన్షన్ కలకలం

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న ఇద్దరు ఇన్స్పెక్టర్ల పై సస్పెన్షన్ వేటుకు రంగం సిద్దమైనట్లు తెలిసింది. నగరంలో పని చేస్తున్న ఆ ఇద్దరు అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతర్ చేస్తూ సివిల్ తగాదాల్లో తల దూర్చి, భారీగా ముడుపులు తీసుకున్నట్టు ఫిర్యాదులు రావడంతో వారి పై విచారణ జరిపినట్టు సమాచారం. ఇప్పటికే ఇద్దరి అధికారుల పై స్థానిక ప్రజాప్రతినిధులు కూడా అసంతృప్తిగా ఉన్నారని వారి పై పోలీస్ కమిషనర్ విచారణ చేపట్టారని నివేదిక వచ్చిన అనంతరం శాఖ పరమైన చర్యలకు ఉపక్రమిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం.




03

## ఎరుపెక్కిన వరంగల్

తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలోని సికెఎం ఆసుపత్రి నుండి భారీ ప్రదర్శనతో వరంగల్ పుర వీధులు ఎరుపెక్కాయి.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సస్పెన్షన్ కలకలం

## ఎవరా ఇద్దరు సీఐలు?

## సీఐలపై ఆరోపణలు వేటుకు రంగం సిద్ధం?



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న ఇద్దరు ఇన్స్పెక్టర్ల పై సస్పెన్షన్ వేటుకు రంగం సిద్దమైనట్లు తెలిసింది. నగరంలో పని చేస్తున్న ఆ ఇద్దరు అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతర్ చేస్తూ సివిల్ తగాదాల్లో తల దూర్చి, భారీగా ముడుపులు తీసుకున్నట్టు ఫిర్యాదులు రావడంతో వారి పై విచారణ జరిపినట్టు సమాచారం. ఇప్పటికే ఇద్దరి అధికారుల పై స్థానిక ప్రజాప్రతినిధులు కూడా అసంతృప్తిగా ఉన్నారని వారి పై పోలీస్ కమిషనర్ విచారణ చేపట్టారని నివేదిక వచ్చిన అనంతరం శాఖ పరమైన చర్యలకు ఉపక్రమిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం .. ఈ ఉత్తర్వులు అతి త్వరలో వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది.



# లబ్ధిదారులకు ఎగ్ కార్ట్స్ పంపిణీ కార్యక్రమం

## పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి.. ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు

**మహా వరంగల్ బ్యూరో:** నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి, ఐనవోలు, వర్ధన్నపేట మండలాలలో సుమారు 45 మంది లబ్ధిదారులకు పర్వతగిరి మండల కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో కలిసి ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు ఎగ్ కార్ట్స్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

## విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన కార్పొరేటర్





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరం లోని కరీమాబాద్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన సైన్స్ ఫెయిర్ అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. ఈ ప్రదర్శనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ మాధవి ఆఫ్ చైర్మన్ పద్మ తో కలిసి 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి ప్రారంభించారు. విద్యార్థులు తమ లోని సృజనాత్మకతకు పదును పెట్టి ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి. మేక గుండె సహాయంతో మానవ హృదయ పనితీరును వివరించిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. చంద్రయాన్- 2 నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జెనెటిక్స్ పై విద్యార్థులు రూపొందించిన డిఎన్ఏ మాడ్యూల్ అత్యంత స్పష్టంగా, విజ్ఞానదాయకంగా ఉన్నది. అనంతరం కార్పొరేటర్ మరుపల్లి రవి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి ప్రదర్శనలు ఒక చక్కని వేదిక అని కొనియాడారు. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల పై పట్టు సాధించి, భవిష్యత్తులో మానవాళికి ఉపయోగపడే సరికొత్త ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ మాధవి మాట్లాడుతూ, విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని మెరుగుపరచడంలో ఉపాధ్యాయులు తీసుకున్న శ్రద్ధను అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, శ్రీవాణి, కొంగ శ్రీనివాస్, దేవులపల్లి విశ్వప్రసాద్ నరసయ్య కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం జయప్రకాష్ ఉపాధ్యాయులు బండారి గంగాధర్ తిలక్, రమేష్,అశోక్, రాజమౌళి, ప్రగత్ కుమార్, అనూష, ఎండి గౌస్, మురళీకృష్ణ, దేవేందర్ రెడ్డి, రవీందర్, కరంచంద్, అనిల్, కృష్ణ, మమత, శైలజ, భార్గవి, కరుణ, పావని, రాణి తదితరులు పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

# ఆర్బిట్ ఇ-టెక్నో స్కూల్‌లో అద్భుత వైజ్ఞానిక ప్రదర్శన

**హన్మకొండ మహా:** హసన్ పర్తి మండలం ఎల్లాపూర్, ఆర్బిట్ ఇ- టెక్నో స్కూల్ లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా అద్భుత వైజ్ఞానిక ప్రదర్శన" కార్య క్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి, డైరెక్టర్ హారిక భగవాన్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలను నూతన ఆవిష్కరులుగా మలవాలని, భవిష్యత్తులో వారు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి, మన దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో అందు బాటులో ఉన్న పరికరాలతో ఎన్నో కొత్త ఆవిష్కరణలు చేశారు. ఈ ప్రదర్శనలో రోబో, రాకెట్ పనితీరు, డ్రోన్ కెమెరా, పండుగల ప్రాముఖ్యతను తెలిపే చార్ట్, రక్త పరీక్ష కేంద్రం, హైడ్రాలిక్ ప్రెస్, వాక్యూమ్ క్లీనర్, డ్రిప్ ఇరిగేషన్, గ్రీన్ హౌస్, వాటర్ సైకిల్, వాటర్ ఫౌంటెన్, అగ్నిపర్వతం, జెసిబి, ఆటో రైల్వే గేట్, ఆటో ట్రాఫిక్ లైట్స్, ఆటో ఆక్సిడెంట్ అలారం, హైడ్రాలిక్ లిఫ్ట్, ఫైర్ అలారం, పరమాణు నిర్మాణం, టెలిస్కోప్ , ఎయిర్ కూలర్, మూత్ర పిండాలు, గుండె, జీర్ణ వ్యవస్థ పనిచేసే విధానం, కిరణజన్య సంయోక్రియ జరిగే విధానం, ఆమ్ల వర్షాలు, సౌర వ్యవస్థ, ప్యూరిఫికేషన్ ఆఫ్ వాటర్ మొదలగునవి 150 కు పైగా ఆవిష్కరణలు చేసినట్టు తెలిపారు. ఈ ప్రదర్శనలో సైన్స్ విభాగానికి చెందిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మహేష్, చంద్రమోహన్, అశోక్ రెడ్డి, రాహుల్ రాజ్, రూపాదేవి, శ్వేతా రెడ్డి, రసజ్ఞ, స్వర్ణలత , ప్రవళిక, విద్యార్థులు పాల్గొన్నారు.





మహా పత్రిక
ANN తెలుగు

# ఎరుపెక్కిన వరంగల్

- కదం తొక్కిన కాంట్రాక్ట్ కార్మికులు
- కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్
- కాంట్రాక్టర్లు కార్మికుల కష్టార్జితం దోచుకోవడం ఇంకెన్నాళ్లు
- యం.డి.యూసుఫ్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు
- కార్మికుల హక్కుల సాధన కై పోరాటాలకు సిద్ధంకండి
- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ








**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలోని సికెఎం ఆసుపత్రి నుండి భారీ ప్రదర్శనతో వరంగల్ పుర వీధులు ఎరుపెక్కాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి కార్పొరేషన్ విధానం అమలు చేయకపోతే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రత్యక్ష పోరాటాలు తప్పవని ఏ ఐ టు సి రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్ హెచ్చరించారు. మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాలుగో మహాసభల సందర్భంగా వరంగల్ సీకేఎం ఆసుపత్రి నుండి రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్ట్ పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ వందలాదిమంది కార్మికులు ఎర్ర జెండాలు చేతపట్టి ఎర్ర చొక్కాలు, మహిళలు ఎర్ర చీరలు ధరించి కదం తొక్కారు. కార్మిక ర్యాలీ లో తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుల డప్పుల దరువులు మహిళా ఆసుపత్రి కార్మికుల కోలాట నృత్యాలతో వరంగల్ నగరం పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీరామ కళ్యాణమండపంలో నాలుగవ రాష్ట్ర మహాసభలు ప్రారంభ సభ జరిగింది. ముందుగా ఏఐటీయూసీ ఎర్ర పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్ ఆవిష్కరించగా కార్మిక ఉద్యమంలో అశువులు బాసిన కార్మికోద్యమ అమరవీరుల స్మారక స్థూపానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కళాకారులు ఆలపించిన పాటలు కార్మికులను ఎంతగానో ఉత్తేజ పరిచాయి. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశు ద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు ప్రాణాలకు తెగించి రోగుల మల మూత్రాలు ఎత్తి పోస్తు రెయిభవలు కష్టపడిన కనీస వేతనాలకు నోచుకోకుండా కష్టం చేస్తుంటే కార్మికుల కడుపులు మాత్రం నిండటం లేదని ఏజెన్సీ కాంట్రాక్టర్ల జేబుల్లోకి ప్రభుత్వ సంపద వెళుతుందని ఈ కార్మికుల కష్టార్జితం కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రుల కార్మికులకు ఎలాంటి గుర్తింపు లేకుండా ఉద్యోగ భద్రతకు నోచుకోకుండా దినదిన గండంగా జీవనం సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎం.నరసింహ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న దివాలా కోరు ఆర్థిక విధానాల ఫలితం గానే కార్మిక వర్గం తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్నదని మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య , సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికుల జీతభత్యాలు చెల్లింపుల కై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏజెన్సీ విధానం పూర్తిగా లోప భుష్టమైనదని దీనిని ఆసరాగా చేసుకొని కాంట్రాక్టర్లు అవినీతి అధికారులు లబ్ధి పొందుతున్నారే తప్ప కార్మికులకు ఏ మాత్రం ప్రభుత్వాలు తీసుకొచ్చిన జీవోలు ఆదేశాల ప్రకారం మాత్రం వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ లు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అరాకోర చెల్లించే వేతనాలు కూడా నెలల తరబడి పెండింగ్లో ఉండడం చేత కార్మికుల కుటుంబం ఇబ్బందుల పాలవుతున్నాయి. అనేకమంది ఆత్మహత్యల కు పాల్పడిన సంఘటనలు కూడా చవిచూశాయని అయిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికుల సంక్షేమం పట్ల సమగ్రమైన విధానం తీసుకు రాలేకపోవడం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్. భాషుమియా ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం లక్ష్మీబాయి ఉప ప్రధాన కార్యదర్శి హసీనా బేగం ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవిందర్ రెడ్డి వై ఓమయ్య యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లా దేవేందర్ రెడ్డి పి సురేష్ వై ఓమయ్య తోట రామాంజనేయులు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్ ఎఐటియుసి జిల్లా అద్యక్షులు చెన్న కేశవులు రాజేష్ కన్నా పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.







## కార్మిక చట్టాలను కాలరాస్తున్న
# కేంద్ర ప్రభుత్వం

**హన్మకొండ మహా:** బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని అడుగడున ఉల్లంఘిస్తూ కూలీల గొంతు నొక్కుతుందని, ఉపాధి హామీ కూలీల హక్కులను హరించేందుకు వీబీ గ్రామ్ జీ బిల్లు 2025 ను తీసుకువస్తుందని, బిల్లు రద్దుకై ఉపాధి హామీ కూలీలు ఐక్యంగా ఉద్యమించి,ఉపాధి హామీ చట్టాన్ని పరి రక్షించు కోవాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ మాదాసి సురేష్ కూలీలకు పిలుపు నిచ్చారు. శనివారం ఆత్మకూర్ మండలం నాగయ్యపల్లి గ్రామంలోని నాగయ్య చేరువు లో ఉపాధి హామీ పనుచేస్తున్న కూలీలను కలిసి చట్టానికి జరిగే నష్టాలను వివరిస్తూ చట్టాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, పిఎస్ జెఎసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ కేంద్రములో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా తీసి వేసెందుకు, కూలీలను పనికి దూరం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని యదావిధంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో వామ పక్షాలు, సామాజిక ప్రజా సంఘాల తీవ్రమైన ఒత్తిడితో వచ్చిన యంజి ఎన్ అర్ ఇజిఎ ను తీసి వేసేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని అన్నారు. కూలీలకు పని హక్కులను కల్పించిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి విబి గ్రామ్ జి బిల్లు 2025 పేరుతో కేంద్ర ప్రభుత్వం ముందుకు రాబోతుందన్నారు. దేశంలో రైతాంగ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశంలోని రైతాంగం ఐక్య పోరాటం చేసి నల్ల చట్టాలను రద్దు చేసుకున్నారన్నారు. నాటి రైతుల స్ఫూర్తితో కూలీలు పోరాటం చేసి ఉపాధి హామీ పని హక్కులను రక్షించు కొవాలన్నారు. దేశ వ్యాప్తంగా 33 కోట్ల కూలీల హక్కులను కాల రాస్తున్న బిజెపికి వ్యతిరేకంగా కూలీలు ఉద్యమించి తమ హక్కులను కాపాడు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జెఎసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, ఉపాది హామీ కూలీలు మాదాసి బిక్షపతి, గిన్నారపు మస్తాన్, మాదాసి సూరయ్య, గుండాల మల్లస్వామి, గిన్నారపు బాబు, వనమాల, సుజాత, హైమ, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల జీతాలపై వ్యాఖ్యలు ఖండిస్తున్నాం



**తొర్రూరు మహా:** తెలంగాణ విద్యా కమీషన్ ఉపాధ్యాయులకు ఎక్కువ జీతాలు ఉన్నాయని పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ధరావత్ కిషన్ నాయక్, బోడా రమేష్ లు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమీషన్ రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి తెలంగాణలోని విద్యా వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించి నేటి పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులను సూచించాలంటే కమీషన్ మాత్రం ఉపాధ్యాయుల జీతాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని కుదించి విద్యా వ్యవస్థకి నిధులు మళ్లించాలనే విధంగా జీతాలపై మాట్లాడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,ప్రస్తుతం లాగే హెడ్మాస్టర్ల పదోన్నతులు ఉండాలని కోరారు.ప్రీ ప్రైమరీ నుండి 12వ తరగతి వరకు కేవలం ఇంగ్లీష్ మీడియాలోనే బోధన చేయాలనే సిఫారసును పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ఒకటి నుండి ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే ఉండాలని కోరారు.



# విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు 'స్ఫూర్తి' కార్యక్రమం

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారద

**మహా వరంగల్ బ్యూరో:** విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల అభివృద్ధి, మానసిక దృఢత్వం పెంపొందించడమే లక్ష్యంగా వరంగల్ జిల్లా వ్యాప్తంగా స్ఫూర్తి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం గీసుగొండ మండలం ధర్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల తో పాటు వంచనగిరి కేజీబీవీలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా ముచ్చటించి, వారు భవిష్యత్తులో సాధించాలనుకుంటున్న లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకుని క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు. విద్యార్థులు భయాన్ని జయిస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని, ఆత్మస్థైర్యం పెంపొందించడమే స్ఫూర్తి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. పరీక్షల నేపథ్యం.. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థుల్లో ఉన్న భయాందోళనలు తొలగించి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడానికి ఈ కార్యక్రమం దోహదపడు తోందన్నారు. మానసిక దృఢత్వాన్ని పెంపొందించే రెండు లఘు చిత్రాలను విద్యార్థులతో కలిసి వీక్షించి, అందులోని సందేశాలను చర్చించారు. యునిసెఫ్, యునెస్కో, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన జీవన నైపుణ్యాల అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవీందర్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్.. పోలీస్ అధికారులతో సీపీ నేర సమీక్షా సమావేశం**



**హన్మకొండ మహా:** దేశ భవిష్యత్తుయిన యువత గంజాయి మత్తుకు బానిసలు అవుతున్నారని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. నగరంలో విక్రయించే మూలాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశాన్ని శనివారం కాకతీయ మెడికల్ కళాశాలో ఏర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులు, వారెంట్లు, అధికారులు, సిబ్బంది పనితీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేస్తూ కమిషనరేట్ పరిధిలో పేకాటరాయుళ్ళపై కఠినంగా వ్యవహరించాలని, ప్రధానంగా శివారు ప్రాంతాల్లో స్థానిక పోలీసులు నిరంతరం నిఘా పెట్టాలని,చోరీలకు పాల్పడే వారి పై హిస్టరీ షీట్లను తెరవాలని, అధికంగా చోరీలు జరిగే ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, అదే విధంగా యం.జి.యం, రైల్వే స్టేషన్ల ప్రాంతాల్లో సైతం సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు, కృషి చేయాలని, స్టేషన్ అధికారులు తమ పరిధిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయాలని, గంజాయి వినియోగదారున్ని పట్టుకోవడంతో మన బాధ్యత అయిపోతుందని అనుకొకుండా గంజాయిని విక్రయించే వారిని గుర్తించి అరెస్టు చేయాలని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

### అక్రమ రేషన్. ఇసుక రవాణా పై ఉక్కుపాదం

**ముఖ్యంగా నగరం నలుమూలల నుండి అక్రమ ఇసుక రవాణా పై ఆయా స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని, ఎవరైన ఆలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని, అలాగే రేషన్ బియ్యం అక్రమ రవాణా పై అధికారులు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.**

# కిట్స్ వరంగల్‌లో జాతీయ సైన్స్ డే వేడుకలు

**హన్మకొండ మహా :** కిట్స్ వరంగల్ లో ఫిజికల్ సైన్సెస్ (పి యస్) విభాగం సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ (ఐస్కేర్ ఆర్ ఈ), ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ కౌన్సిల్ (ఐఐసి 6.౦) ఈసి ఈ విభాగం తో కలిసి సంయుక్తంగా జాతీయ సైన్స్ డే వేడుకల సందర్భంగా అమృతకాల్ విమర్శలో భాగంగా స్థిరమైన భవిష్యత్తు కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ" అనే అంశంపై సెమినార్ నిర్వహించారనీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి తెలిపారు. ఈ జాతీయ సైన్స్ డే సందర్భంగా సివిల్ సెమినార్ హాల్ లో కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు) లో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ సి ఎస్ ఐ ఆర్ సైంటిస్ట్-జి, ప్రొఫెసర్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, ఉత్ప్రేరక మరియు ఫైన్ కెమికల్స్ విభాగం చైర్ డాక్టర్ అకుల వేణుగోపాల్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ సైంటిస్ట్-జి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, డాక్టర్ అకుల వేణుగోపాల్ మాట్లాడుతూ, సుపరి పాలనకు సంబంధించిన సాంకేతికత లను కూడా యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్ తో ఎనేబుల్ చేసేందుకు ఇస్రో శాటిలైట్‌ల ను అభివృద్ధి చేస్తోందని తెలిపారు వనరులు పరిమితం కానీ సృజనాత్మకత అపరిమితమని హైలైట్ చేసి, స్థిరమైన అభివృద్ధికి సైన్స్ టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ ఇంధనాలు, ఉత్పత్తి, తయారీ ప్రక్రియలో ద్వి ఉత్పత్తులను తగ్గించడం, ఉత్ప్రేరకాలను ఉపయోగించడం, నానో మెటీరియల్ లను ఉపయోగించడం ద్వారా ఉత్ప్రేరక పూతతో కూడిన వాహన అనువర్తనాలు మరియు సమాజ ప్రయోజనం కోసం గ్రీన్ పద్ధతుల వాణిజ్యీ కరణ వంటి కొత్త సవాళ్లు, అవకాశాలను ఎదుర్కోవడానికి తాజా పరిశోధన కార్యకలాపాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్‌లందరూ, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, సెంటర్ ఫర్ ఐస్కేర్ అర్‌ఈ-హెడ్, ప్రొఫెసర్ కె. రాజ నరేందర్ రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డాక్టర్ డాక్టర్ హెచ్. రమేష్ బాబు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్‌ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, డాక్టర్ టి. మధుకర్ రెడ్డి, డాక్టర్ సిహెచ్. సతీష్ చంద్ర, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ ఇ. కళ్యాణ్ రావు తో కలిసి 280 విద్యార్థి ప్రతినిధులు, అధ్యాపకుల తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎన్సిడికి సంబంధించిన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి




**హన్మకొండ మహా:** మార్చి రెండవ తేదీ నుండి ప్రారంభించబోయే 100 రోజుల హెల్త్ మిషన్ లో ఎన్సిడి కి సంబంధించి న అంశాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ. అప్పయ్య పేర్కొన్నారు. శనివారం వరంగల్ డిఎంహెచ్ఓ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఎన్సీడి కార్యక్రమానికి సంబంధించి స్క్రీనింగ్ తక్కువగా నమోదైన ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు స్టాఫ్ నర్స్ లతో ఆయన మాట్లాడుతూ 30 సం.ల పై బడిన వారిని త్వరగా స్క్రీనింగ్ పూర్తి చేయడంతో పాటు గుర్తించిన బీపీ షుగర్ మరియు క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకి తగిన ఫాలో అప్ సేవలు అందించాలని, క్యాన్సర్ వ్యాధి గ్రస్తులను యంజియం క్యాన్సర్ డే కేర్ సెంటర్ లో పరీక్షలకు తీసుకువెళ్లాలని సూచించారు. తమ పరిధి లోని వృద్ధాశ్రమాలను తరచుగా సందర్శించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎన్సీడీ చికిత్స, న్యూ ప్రోటోకాల్స్ గురించి డాక్టర్ నాగరాజు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్ , డాక్టర్ నాగరాజు, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసరెడ్డి, డీడియం ప్రవీణ్ సోషల్ వర్కర్ నరేష్ పాల్గొన్నారు.

# మోసంతో మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్న కాంగ్రెస్

- నైతిక విజయం బిఆర్ఎస్ పార్టీ దే
- ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ మోసాలను ఎండగడతాం
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు మహా:** మున్సిపల్ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడి కాంగ్రెస్ దొడ్డిదారిన పీఠం దక్కించుకుందని, బిఆర్ఎస్ పార్టీదే నైతిక విజయం అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గుర్తు చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ.... తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి 9 మంది కౌన్సిలర్లు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ఎన్నికల ప్రక్రియలోని లొసుగులను ఉపయోగించుకొని 7 స్థానాలకు పరిమితమైన కాంగ్రెస్ దొడ్డిదారిన పీఠం దక్కించుకుందని విమర్శించారు. కాంగ్రెస్ అక్రమంగా చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను చేజిక్కించుకోవడం పట్ల పట్టణ ప్రజలు ఆగ్రహంగా ఉన్నారన్నారు. దీనిపై న్యాయస్థానంలో పోరాడుతామని తెలిపారు. చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తిగా బూటకమని, ఆర్డీవో స్థాయి అధికారి డ్రా తీసే సమయంలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించాడన్నారు. కార్యకర్తల కష్టాలను చూసి తాను కన్నీరు పెట్టుకున్నానని, దానిపై కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో వక్రీకరించి రాద్ధాంతం చేస్తున్నారన్నారు. తన హయాంలోనే తొర్రూర్ కు అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పించానని గుర్తు చేశారు. తొర్రూరు పంచాయితీ స్థాయి నుంచి మునిసిపాలిటీగా మార్చామని, పట్టణాన్ని అద్దంలా మార్చానని, రూ. కోట్ల నిధులు తెచ్చి పట్టణంలో అనేక మౌలిక సౌకర్యాలు



కల్పించినట్లు గుర్తు చేశారు. మినీ ట్యాంక్ బండ్, యతి రాజారావు పార్కు, ఓవర్ హెడ్ ట్యాంకు, ప్రతి కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వరద కాలువలు, అన్ని సామాజిక వర్గాలకు కమ్యూనిటీ హాళ్లు, డివైడర్లు, సుందరీ కరణ, పట్టణ ప్రకృతి వనాలు ఇలాంటి సౌకర్యాలు ఎన్నో తాను మంత్రిగా ఉన్నప్పుడు తొర్రూరుకు కల్పించానని పేర్కొన్నారు. తాను తీసుకు వచ్చిన పనులను కాంగ్రెస్ నాయకులు తమ పనులుగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రానున్న రోజుల్లో మరింత పుంజుకుని ముందుకు సాగుతామని ప్రతి ఎన్నికను ఎదుర్కొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టళ్లలో కంప్లైంట్ బాక్సులను ఏర్పాటు చేయాలి

### గురుకుల పాఠశాలల విద్యార్థుల సమస్యలను త్వరగా పరిష్కరించాలి

### కంప్లైంట్ బాక్స్‌ల లోని ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మహా వరంగల్ బ్యూరో:** ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలల విద్యార్థుల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాలో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. హాస్టళ్లలో కంప్లైంట్ బాక్స్‌లను ఏర్పాటు చేసి, విద్యార్థుల సమస్యలను స్వయంగా తెలుసుకునే పైలట్ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల ఆర్‌సిఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సంబంధిత సంక్షేమ శాఖ అధికారులు, హాస్టల్, గురుకుల ఆర్‌సిఓల సమక్షంలో కంప్లైంట్ బాక్స్‌లలో వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల నుండి వచ్చిన ఫిర్యాదులను శాఖలవారీగా వర్గీకరించి, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్రికెట్ కిట్స్ తో పాటు స్పోర్ట్స్ యూనిఫామ్‌ల అవసరమని సబ్జెక్ట్ టీచర్లు సరిగా బోధించకపోవడం అలాగే వాష్‌రూమ్‌లు సరిపోకపోవడం వాటికి మరమ్మతుల అవసరమని స్కూల్ హెడ్మాస్టర్ వ్యవహార శైలి వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా ఏఎన్ఎం విధులు సక్రమంగా నిర్వహించకపోవడం విద్యార్థులు చీటీల రూపంలో తమ సమస్యలను నేరుగా జిల్లా కలెక్టర్ కు తెలియజేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదు చేసిన విద్యార్థుల పేర్లు గోప్యంగా ఉంచి సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని కలెక్టర్ సంబంధిత సంక్షేమ శాఖ అధికారులను, ఆర్‌సిఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో డిబిసిడిఓ పుష్పలత, డిఎస్డివో భాగ్యలక్ష్మి, డిఎండబ్ల్యూఓ రమేష్, డిఇఓ రంగయ్య నాయుడు, డిడబ్ల్యూఓ రాజమణి, జిసిడిఓ ఫ్లోరెన్స్, సంబంధిత సంక్షేమ హాస్టల్ ఆర్‌సిఓలు పాల్గొన్నారు.

# కృష్ణవేణీ టాలెంట్ స్కూల్లో ఘనంగా సైన్స్ ఫేయిర్

**మహా వరంగల్ బ్యూరో:** ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ 'రామన్ ఎఫెక్ట్' ను ఆవిష్కరించిన రోజును పురస్కరించుకొని, వరంగల్ నగరంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దేశాయి పేట్ బ్రాంచ్ లో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని అత్యంత విజ్ఞానదాయకంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న అన్వేషణాత్మక దృక్పథాన్ని వెలికితీసేలా ఏర్పాటు చేసిన ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కేవలం ప్రయోగాలకే పరిమితం కాకుండా, లైవ్ ఆర్గాన్స్ ప్రత్యక్ష అవయవాల గురించి వివరించడంతో పాటు విజ్ఞాన శాస్త్ర చిత్రాలతో పాఠశాలలో తీర్చిదిద్దిన రంగవల్లులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.. చిన్నారులు తమ కొత్త ఆలోచనలకు రూపమిచ్చి సుమారు 50 వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. అనంతరం డీన్ కళ్యాణ్ రామ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి ప్రశంసించారు.





# స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం అభినందనీయం

**హన్మకొండ మహా:** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న" అని మదర్ థెరిసా పేర్కొన్నట్లు, గ్రామాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు బాల వికాస చేపడుతున్న సేవలు అభినందనీయమని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. కాజీపేట లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరదల పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, బాలవికాస ఆధ్వర్యంలో దేశంలోని పలు రాష్ట్రాల్లో వివిధ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా చెరువుల పూడికతీత, రైతులకు మరియు గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడం వంటి కార్యక్రమాలు సమాజ అభ్యున్నతికి దోహదపడుతున్నాయని చెప్పారు. తాను పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న సమయంలో బాలవికాసతో కలిసి అనేక గ్రామాల్లో స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు కృషి చేసిన సందర్భాలను ఆయన గుర్తు చేశారు. ప్రజల ఆరోగ్యం కాపాడటంలో పరిశుభ్రమైన త్రాగునీటి ప్రాధాన్యత ఎంతో ఉన్నదని, భవిష్యత్తు తరాలకు శుద్ధమైన నీటిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. .

# ఉపాధి హామీ పథకం పనుల పై సమగ్ర పరిశీలన

### సమావేశంలో రికార్డులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మహా వరంగల్ బ్యూరో:** మినిస్ట్రీ ఆఫ్ రూలర్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలోని సెంట్రల్ ఆడిట్ టీం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో జరుగుతున్న అలాగే పూర్తైన పనుల పై సమగ్ర క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించింది. సంగెం తో పాటు పర్వతగిరి మండలాలలో రెండు గ్రామాల చొప్పున ఎంపిక చేసి, గ్రామపంచాయతీ స్థాయిలో నిర్వహణ రికార్డులను సవివరంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ ల్లో నిర్వహిస్తున్న 7 రిజిస్టర్‌లు, పని ప్రదేశాల్లో కూలీల హాజరు నమోదులు, జాబ్ కార్డుల అప్డేట్ స్థితి, వర్క్‌సైట్ బోర్డులు, క్యాష్ బుక్స్ తదితర పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే పనులు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించి నాణ్యత, పారదర్శకత అంశాలను ఆరా తీశారు. కేంద్ర ఆడిట్ బృందంలో అమిత్ శ్రీవాత్సవ్ (టీం లీడర్), పరాష్ శర్మ, మోహిత్ కుమార్, మధుసూదన్, పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం నుండి మురళి రఘువీర్ పాల్గొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలను బృందం సమగ్రంగా వివరించింది. అమలులో ఉన్న విధానాలు, రికార్డు నిర్వహణ, పారదర్శకత తో పాటు పనుల నాణ్యత పై తమ పరిశీలనల ను కలెక్టర్ ముందుంచారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీఓ రామ్ రెడ్డి, ఏపీడీ శ్రీవాణి, వివిధ మండలాల ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాల వికాస త్రాగునీటి శుద్ధి కరణ కమిటీల మహా సభ

## పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హన్మకొండ మహా:** హనుమకొండ నగరం ఫాతిమా నగర్ లోని బాలవికాస పి.డి.టి.సి కేంద్రంలో నిర్వహించిన బాల వికాస త్రాగునీటి శుద్ధికరణ పథక కమిటీల మహాసభకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన త్రాగునీటి అందుబాటును పెంచడమే ఈ పథక ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు త్రాగునీటి శుద్ధికరణ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో నీటి నాణ్యతను కాపాడేందుకు కమిటీలు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. "నీరు జీవనానికి అత్యవసరమని, నీరు అందరినీ ఏకం చేస్తుందని" పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా సమస్యల పరిష్కారానికి సహకారం అందించేందుకు తాము ప్రయత్నిస్తామని చెప్పారు. బాలవికాస్ సంస్థతో కసి పని చేస్తే గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా మారతాయని ఎంపీ అభిప్రాయపడ్డారు. తన జిల్లాలో బాలవికాస్ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చేరుకోలేని అంతర్గత గ్రామాలకు బాలవికాస్ ప్రాజెక్టులు విస్తరించాలని ఆకాంక్షించారు. అభివృద్ధికి కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను కుటుంబంలా భావించాలని, సమాజం ప్రాజెక్టులను స్వంతంగా స్వీకరించినప్పుడే అవి విజయవంతమవుతాయని తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలకు మద్దతు అందిస్తున్న బాలవికాస్ సంస్థను ఎంపీ అభినందించారు. ఒక మహిళ ఎంపీగా కేంద్ర ప్రభుత్వానికి వితంతువులు ఒంటరి మహిళల రక్షణ పునరావసం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఫార్సు చేశానని, దీనికి సంబంధించిన ప్రతిపాదన రాష్ట్రపతి ఆమోదానికి పంపబడిందని తెలిపారు. ఈ దిశగా బాలవికాస్ సంస్థ నిరంతరం కొత్త ఉత్సాహం తో పని చేస్తున్నందుకు ప్రశంసించారు. ప్రజల అభ్యున్నతికి సంబంధించిన ఏ అంశమైనా తాను 100 శాతం మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలవికాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరి రెడ్డి, బాలవికాస్ పథకాల ప్రతినిధులు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# హరీశ్ రావు దుష్ప్రచారాలు మానుకో

### పర్యటనపై మండిపడ్డ ఎమ్మెల్యే నాయిని

### పదేళ్లలో మీరు కాజీపేట కు ఏం చేశారని ప్రశ్న



**మహా వరంగల్ బ్యూరో:** గత అసెంబ్లీ ఎన్నికల నుండి ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల వరకు ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి ఓట్ల రూపంలో బుద్ధి చెప్పిన బిఆర్ఎస్ నేతలు దుష్ప్రచారాలు మానుకోవడం లేదని ఎమ్మెల్యే నాయిని ధ్వజమెత్తారు.

హనుమకొండ జిల్లా కాజీపేట లో బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీశ్ రావు పర్యటన పై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి కాజీపేటకు చేసిందేమీ లేని బిఆర్ఎస్ నేతలు, ఇప్పుడు కార్మికుల పక్షాన పోరాటం చేస్తామంటుంటే వరంగల్ ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాదు నుంచి బిఆర్ఎస్ మాజీ నేత హరీష్ రావు ఏదో ఒక ఫంక్షన్ కు రావడం కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పై దుష్ప్రచారం చేయడం ఆయనకు పరిపాటిగా మారిందని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన నువ్వు ఇలాంటి చిల్లర ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ బీఆర్ఎస్ వైఫల్యాలను పూర్తిస్థాయిలో ఎండగట్టారు. గత పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీతో చేతులు కలిపి, రాష్ట్రంలో అధికారాన్ని వెలగబెట్టిన హరీశ్ రావుకు ఇప్పుడు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ గుర్తుకు వచ్చిందా?' అని నాయిని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో పొన్నాల లక్ష్మయ్య మంత్రిగా ఉన్నప్పుడే రూ.20 కోట్లు మంజూరు చేసి, 54 ఎకరాల స్థలాన్ని సేకరించారని గుర్తు చేశారు. విభజన చట్టంలో సోనియా గాంధీ పొందుపరిచిన కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, ట్రైబల్ యూనివర్సిటీ వంటి హామీలను సాధించడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. కేంద్రం తెచ్చిన నోట్ల రద్దు, జీఎస్టీ పన్నులు, వివాదాస్పద వ్యవసాయ చట్టాలకు అసెంబ్లీలో మొదట మద్దతు తెలిపి తీర్మానాలు చేసింది బీఆర్ఎస్ పార్టీ కాదా అని నిలదీశారు. కాజీపేటకు కనీసం 30 పడకల దవాఖానా కూడా తీసుకురాలేని 'దద్దమ్మలు' ఇప్పుడు పోరాటాల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఉమ్మడి వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని నాయిని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే కాజీపేట బస్ స్టాండ్ నిర్మాణానికి స్థల సేకరణ, ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కాజీపేట ఆర్వోబీ పనుల పూర్తి. సిటీ మాస్టర్ ప్లాన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరంగల్ విమానాశ్రయ పనుల వేగవంతం చేశామన్నారు. ఉమ్మడి జిల్లాలో 12 సీట్లకు గాను 11 సీట్లు కాంగ్రెస్కు ఇచ్చి ప్రజలు మిమ్మల్ని ఎక్కడ ఉంచారో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోండి' అని హరీశ్ రావుకు హితవు పలికారు. గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు మీరు చేసే దుష్ప్రచారాలను నమ్మే స్థితిలో లేరని, కేవలం రాజకీయ పబ్బం గడుపు కోవడానికే ఈ పర్యటనలు చేస్తున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు.



# వరంగల్ ఎయిర్ పోర్టు రన్'వే' కుదింపుపై నిరాశ

**ఇక పెద్ద విమానాలిక్కడ దిగలేవా?**
**వరంగల్ ఎయిర్‌పోర్టు రన్‌వే 2.5 కి.మీ..**
**బేగంపేట ఎయిర్‌పోర్టు రన్‌వే 3.2 కి.మీ..**
**శంషాబాద్ ఎయిర్‌పోర్టు రన్‌వే 4.2 కి.మీ..**
**విజయవాడ ఎయిర్‌పోర్టు రన్‌వే 3.36 కి.మీ..**

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లాలోని మామునూరు లో అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మిస్తున్నామని భారీస్థాయిలో ప్రచారం చేసుకున్న రాష్ట్ర కాంగ్రెస్, కేంద్ర బీజేపీ ప్రభుత్వాలు చివరికి రన్ వే పొడవును కేవలం 2.5 కిలోమీటర్లకు కుదించి వరంగల్ ప్రజలను తీవ్ర నిరుత్సాహానికి గురిచేశారు.కనీసం 2.9 కిలోమీటర్ల రన్‌వే ఉంటే కానీ పెద్ద విమానాలు, అంతర్జాతీయ విమానాలు (వైడ్ బాడీ) దిగడానికి వీలు కాదని అలాంటప్పుడు కేవలం 2.5 కిలోమీటర్ల పొడవైన రన్‌వేతో వరంగల్ విమానాశ్రయం కట్టాలని నిర్ణయించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వరంగల్ ఎయిర్‌పోర్టును 3.9 కిలోమీటర్ల పొడవైన రన్‌వే తో కట్టాలని ప్రతిపాదించారు. అలా కట్టి ఉంటే ప్రపంచంలోని అతి పెద్ద విమానం కూడా ఇక్కడ ల్యాండ్ అయ్యే సౌకర్యం ఉండేదని తెలుస్తోంది. వరంగల్ ఎయిర్‌పోర్టు టెక్నో ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్టులో కూడా రన్‌వే పొడవు 2.9 కిలోమీటర్లు ఉంటుంది అని స్పష్టంగా పేర్కొన్నారు. తీరా ఈ వారం కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, కింజరపు రాం మోహన్ నాయుడు సమావేశమయ్యారు. అనంతరం ఇచ్చిన ప్రకటనలో ఎయిర్‌పోర్టు రన్‌వే పొడవు 2.5 కిలోమీటర్లుగా పేర్కొన్నారు. అంటే దీని అర్థం వరంగల్ ఎయిర్‌పోర్టు కేవలం చిన్న డొమెస్టిక్ విమానాలు మాత్రమే దిగేందుకు వీలుగా ఉంటుంది. పెద్ద డొమెస్టిక్ విమానాలు గానీ అంతర్జాతీయ విమాన సర్వీసులు గానీ నడపడానికి ఈ రన్‌వే తో వీలు కాదని ఈ విషయం తెలిసినప్పటి నుండి వరంగల్ నెటిజెన్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడో వందేళ్ళ క్రితం కట్టిన హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టులోనే 3.2 కిలోమీటర్ల రన్‌వే ఉంది. ఇక 2008లో మొదలైన శంషాబాద్ విమానాశ్రయం రన్‌వే ఏకంగా 4.2 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. పక్క రాష్ట్రంలోని విజయవాడ ఎయిర్‌పోర్టు రన్‌వే పొడవు 3.36 కిలోమీటర్లు ఉండగా వైజాగ్ విమానాశ్రయంలో రన్‌వే పొడవు 3.0 కిలోమీటర్లు ఉంది. మరి అత్యాధునికంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో కడతాం అంటున్న వరంగల్ ఎయిర్‌పోర్టు కేవలం 2.5 కిలోమీటర్ల బుజ్జి రన్‌వే ను నిర్మిస్తే ఏం ప్రయోజనం అనే చర్చ ఉమ్మడి జిల్లాలో జోరుగా సాగుతోంది.



# విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కావద్దు

## సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన డిఎంహెచ్వో

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ , మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బాలికల నర్సంపేటలో శనివారం స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భారతదేశానికి భావి భారత పౌరులు కాబట్టి వారికి తెలువవలసిన కొన్ని మెళుకువలను వివరిస్తూ అందులో ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన ఆరోగ్యం పౌష్టికాహారం అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారని తెలిపినారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని తెలిపారు. భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు ఉండాలని తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్న అందరికీ అభినందనలు తెలిపారు. శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధిని అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని డిఎంహెచ్వో వివరించారు. విద్యార్థులు సమయస్ఫూర్తితో వ్యవహరించకుండా సంఘర్షణ కు లోనవుతున్నారని ఆ విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల , ఉపాధ్యాయుల, తోటి స్నేహితుల సలహాలు తీసుకొని సంఘములో గౌరవంగా జీవించడానికి ప్రయత్నం చేయాలని వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం టెలిమానస్ అనే ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మానసికంగా కౌన్సిలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నదని, ఎవరైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వారు 14416 నెంబర్ ను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో ప్రభావితమైన వ్యక్తుల నుండి ఇతిహాసాల నుండి స్ఫూర్తి పొంది భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ వయసులోనే లక్ష్యాలను నిర్దేశించు కుని వారి కుటుంబం తో పాటు దేశ బాధ్యతలలో పాల్పంచుకోవాలని కోరారు. అలాగే విద్యార్థినీ విద్యార్థులు సమస్యలను సాధారణంగా పరిష్కరించు కోవాలని,మానసిక ఒత్తిడికి గురికాకుండా, వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుండా, ప్రతి సమస్యను తెలివిగా పరిష్కరించుకోవాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షల పైన ,వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, ఆరోగ్యం పౌష్టిక ఆహారంపై అవగాహన కలిగి పాటించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విచ్చేసిన అతిథులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపాల, ఉపాధ్యాయులు , సిసి నాగరాజు , విద్యార్థులు పాల్గొన్నారు.



# కోచ్ ఫ్యాక్టరీలో 80 శాతం స్థానికులకే ఉద్యోగాలు

**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ జిల్లా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ లో స్థానిక నిరుద్యోగ యువతకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడుతామని మాజీ మంత్రి హరీష్ రావు తో కలిసి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హెచ్చరించారు. శనివారం కాజీపేట చౌరస్తాలో నిర్వహించిన 'కొలువుల కోసం కొట్లాట' కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని



ప్రసంగించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. 1982లో ప్రజా పోరాటంతో మంజూరైన కోచ్ ఫ్యాక్టరీని గత పాలకులు విస్మరించారని మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ ఉద్యమ ఫలితం గానే నేడు కోచ్ ఫ్యాక్టరీ సాకారమవుతుందని గుర్తు చేశారు. పునర్విభజన చట్టం ప్రకారం కేంద్రం బాధ్యత వహించాల్సి ఉన్నప్పటికీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనేకమార్లు అడ్డుకున్నదని చివరకు లాతూర్ కు ఫ్యాక్టరీని తరలించే కుట్రలు చేసిందని విమర్శించారు. కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకే 80 శాతం ఉద్యోగాలు కేటాయించాలని ఫ్యాక్టరీ కోసం భూములు త్యాగం చేసిన కుటుంబాలకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని కాజీపేటనుతక్షణమే రైల్వే డివిజన్ గా ప్రకటించాలని రైల్వేలో వర్తక, వ్యాపార నిర్వహణలో స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలి.

# ఓరుగల్లు గడ్డపై నుండి
# రుద్రమ విజయం

## భద్రకాళి బండ్ వద్దనుండి మోడల్ రాకెట్ ప్రయోగం విజయవంతం

### వీక్షించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

### విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిన రాకెట్ ప్రయోగం






**హనుమకొండ మహా:** ఓరుగల్లు గడ్డపై నుండి తొలిసారిగా మోడల్ రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఏటిడిఆర్ఎల్, కుడా, వరంగల్ ఎన్ఐటి సమన్వయంతో చేపట్టిన ఈ ప్రయోగం భద్రకాళి బండ్ వేదికగా నిలిచింది. శనివారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో రుద్రమ గా నామకరణం చేసి రాకెట్ ను రూపొందించిన శశాంక్ భూపతి, ఏటిడిఆర్ఎల్ బృందం సభ్యులు భద్రకాళి బండ్ వద్ద నుండి ఈ మోడల్ రాకెట్ ను ప్రయోగించారు. మోడల్ రాకెట్ రుద్రమ వేగంగా ఆకాశం వైపు దూసుకెళ్లింది. హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరమైన చారిత్రక వరంగల్ నగరంలో మోడల్ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు పెద్ద ఎత్తున భద్రకాళి బండ్ వద్దకు విద్యార్థులు, యువత, నగరవాసులు చేరుకున్నారు. వీరందరూ చూస్తుండగానే ఏటిడిఆర్ఎల్ బృందం సభ్యులు రాకెట్ ప్రయోగాన్ని చేపట్టగానే విద్యార్థులు యువత నగరవాసులు ఆసక్తిగా తిలకించారు. రాకెట్ ప్రయోగం విజయవంతంగా నింగి వైపు దూసుకెళ్తుండడంతో ఉత్సాహంగా కేరింతలు పెట్టారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా చేపట్టిన రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో సరికొత్త చరిత్రను సృష్టించింది. తొలి దశగా చిన్న మోడల్ రాకెట్ ప్రయోగంగా మొదలుపెట్టిన రాకెట్ ప్రయోగం విజయ తీరాలకు చేరడంతో రానున్న భవిష్యత్తులో పెద్ద స్వప్నాలకు నాంది పలికింది. నూతన ఆవిష్కరణలకు, మరింత మంది ఔత్సాహికులను విజ్ఞాన తీరాల వైపు నడిపించేందుకు ఈ ప్రయోగం ఊతమిస్తోంది. భద్రకాళి బండ్ వద్ద రాకెట్ ప్రయోగానికి వేదిక కావడంతో వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేశారు. రాకెట్ ప్రయోగం కౌంట్ డౌన్, ఆకాశం వైపు రాకెట్ సాగే దృశ్యాలను వీక్షించేందుకు డిజిటల్ స్క్రీన్ ను ఏర్పాటు ఏర్పాటు చేశారు. భద్రకాళి బండ్ పై నిర్వహించిన ప్రయోగంలో రాకెట్ ఒకటి రెండు దశల్లో అద్భుతంగా ఎగిరి నిర్దేశిత ఎత్తును చేరుకోగా మూడో దశలో గాలి దుమారం కారణంగా స్వల్ప సాంకేతిక ఇబ్బంది తలెత్తినప్పటికీ చివరకు మొత్తం ప్రయోగ ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. భద్రకాళి బండ్ వద్ద మోడల్ రాకెట్ రుద్రమ ప్రయోగాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త శేషగిరిరావు, ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ఫౌండర్ సెక్రటరీ డైరెక్టర్ రఘునందన్ కుమార్, తదితరులు గ్యాలరీ నుండి వీక్షించారు. రాకెట్ ప్రయోగం అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మోడల్ రాకెట్ ప్రయోగం విద్యార్థులు యువతలో విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు భవిష్యత్తు ప్రయత్నాలకు వేదికగా నిలిచిందన్నారు.

